# టీకాల కార్యక్రమాన్ని తనిఖీ చేసిన డీఎంహెచ్ఓ







**వేటపాలెం,పెన్ పవర్, జనవరి 22:**

మండలంలోని కొత్తపేట సచివాలయంలో వేటపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాతీయ వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని బాపట్ల జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డా. ఎస్. విజయమ్మ బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ గర్భిణీలు, బాలింతలతో మాట్లాడుతూ పిల్లలకు సకాలంలో టీకాలు వేయించాలని, అదేవిధంగా గర్భిణీ స్త్రీలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలిపి సుఖమయ ప్రసవం పొందాలని, హాస్పటల్‌లోనే కాంపులు చేయించుకోవాలని తెలిపారు. అలాగే వైద్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి క్షేత్రస్థాయిలో ప్రజలకు వైద్య సేవలందించాలని, వైద్యశాఖ అందించే సేవలను ప్రజలకు తెలియజేలాని అన్నారు. కార్యక్రమంలో వేటపాలెం పీహెచ్‌సీ వైద్యాధికరి డా. వై. స్వాతికిరణ్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థినులకు సైకిల్స్ పంపిణీ



**చీరాల, పెన్ పవర్, జనవరి 22:**

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఈపూరుపాలెం శాఖ ఆధ్వర్యంలో మండలంలోని ఈపూరుపాలెం జడ్పీ గరల్స్ హైస్కూలు 5గురు విద్యార్థినులకు కార్పోరేట్ సోషల్ రెస్పాంసిబిలిటీ పథకం కింద బుధవారం సైకిల్స్ పంపిణీ చేశారు. ఈ సైకిళ్లను ఉపయోగించుకుని విద్యార్థినులు సకాలంలో పాఠశలకు హాజాఇ ప్రతిభావంతులై ఉన్నత శుఖరాలు చేరాలని బ్యాంక్ అధికరులు సూచించారు. కార్యక్రమంలో ఎస్‌బీఐ రీజనల్ మేనేజర్ ఎస్. గున్నేశ్వరరావు, బ్రాంచ్ మేనేజర్ దామర్ల మనీషా, డిప్యూటీ మేనేజర్ టి. వెంకటేశ్వర్లు, బ్రాంచ్ మేనేజర్ శ్రీనివాసరావు, హైస్కూలు హెచ్‌ఎం, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ గుర్తింపు సంబరాల్లో జనసైనికులు

**వేటపాలెం, పెన్ పవర్, జనవరి 22**

జనసేన పార్టీ గుర్తింపు సంబరాల్లో చీరాల నియోజకవర్గ జనసైనికులు మునిగిపోయారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పోరాట పటిమ.. సంకల్ప దీక్షతో దశాబ్దకాలంగా జనసైనికుల తోడ్పాటుతో అలుపెరగని పోరాటాల ఫలితంగా 2024సంవత్సరంలో జరిగిన ఎన్నికల అఖండ ఫలితాలతో దేశ,రాష్ట్ర రాజకీయాలలో సృష్టించిన సునామీకి తగ్గట్టుగా ఈసీ గుర్తింపు పొందిన రాష్ట్ర రాజకీయపార్టీగా నిర్ధారించడం అనేది ఒక సువర్ణ అధ్యాయనం అని జనసేన యువ నాయకుడు ఆర్ కే నాయుడు పలువురు జనసైనికులు అన్నారు.




# అసిస్ట్ సంస్థ ఆపరేషనల్ డైరెక్టర్ డా. జాష్టి రంగారావుకు అభినందన





**చీరాల, పెన్ పవర్, జనవరి 22**

రాష్ట్ర చేనేత జన సమాఖ్య ఆధ్వర్యంలో జాండ్రపేట (దేవాంగపురి)లోని శ్రీ లేళ్ళ వెంకటేశ్వర్లు ధర్మపత్ని పార్వతి శ్రీ చౌడేశ్వరి దేవాంగ కళ్యాణ మండపం నందు బుధవారం అసిస్ట్ సంస్థ ఆపరేషనల్ డైరెక్టర్ డా. జాష్టి రంగారావు చేసిన సేవా స్ఫూర్తిని కొనియాడుతూ దేశానికి వెన్నెముక లాంటి గ్రామాలను అభివృద్ధి పరచడంలో తన ఆలోచనలను, ఆచరణను సామాజిక ప్రయోజనం కొరకు వినియోగిస్తూ 50 సంవత్సరాలకు పైబడి సేవలు కొనసాగుతున్న సందర్భంగా అభినందన సభ నిర్వహించడం జరిగింది. సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు దేవన వీరనాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ సభలో డా. జాష్టి రంగారావు చేనేత పరిశ్రమకు, చేనేత కార్మికులకు చేసిన కృషిని కొనియాడారు. అంతేకాకుండా చేనేత కార్మికులు పోషకాహార లోపంతో అనారోగ్యపాలవుతున్నారని గుర్తించి పోషక విలువలైన ఆహారాన్ని, పేద చేనేత కార్మికుల జీవిత కళ అయిన సొంత ఇంటి నిర్మాణానికి అవసరమైన సిమెంట్, ఐరన్ ను అసిస్ట్ సంస్థ తరుపున అందించారని తెలిపారు. రాష్ట్ర చేనేత జన సమాఖ్య వ్యవస్థాపక అధ్యక్షులు మాచర్ల మోహన్ రావు మాట్లాడుతూ డా. జాష్టి రంగారావు నిజమైన రాజకీయ నాయకుడని, ప్రస్తుతం మనం ఓట్లు వేసి ఎన్నుకుంటున్న ప్రభుత్వాలు చేయలేని సంక్షేమ కార్యక్రమాలను సర్వే నిర్వహించి అవసరమైన పేద కార్మికులకు గ్రామ సభ్యులతో ఏర్పడిన స్వతంత్ర కమిటీల ద్వారా సంక్షేమ కార్యక్రమాలను అందిస్తూ ఉన్నారు. చీరాల ప్రాంతంలో చేనేత కార్మికులకే కాకుండా బడుగు వర్గాలైన యానాదులు, ముస్లింలు, మత్స్యకారులు, దళితులు మొదలగు వారికి విద్య మరియు అక్షరాస్యత, ఆరోగ్యం, పోషకాహారం, హౌసింగ్, వృత్తి శిక్షణ, నీరు, పారిశుధ్యం మొదలగు రంగాలలో సేవా కార్యక్రము చేయడం జరిగింది. చీరాల ప్రాంతంలో చేనేత పరిశ్రమ ఉన్నంత కాలం అసిస్ట్ సంస్థ డా. జాష్టి రంగారావు చరిత్రలో ఉంటారని కొనియాడారు. డా.



సత్రం మల్లేశ్వరరావు మాట్లాడుతూ డా. జాష్టి రంగారావు చేసిన గ్రామాలకు మంచినీటి ట్యాంకులు, హ్యాండ్ పంపుల ఏర్పాటు, విద్య రంగంలో చేసిన కృషి గురుంచి పేర్కొన్నారు. విశ్వంభరానందగిరిస్వామీ మాట్లాడుతూ డా. జాష్టి రంగారావు చేసిన సేవా కృషికి అమెరికాలోని సౌత్ వెస్టన్ యూనివర్సిటీ వారు డిసెంబర్ 28, 2024న సేవారంగంలో గౌరవ డాక్టరేట్ పట్టాను బహుకరించారని తెలిపారు. బీరక సురేంద్ర డా. జాష్టి రంగారావు గ్రామాలలో చేసిన అభివృద్ధి గురుంచి కొనియాడారు. సన్మాన గ్రహిత అయిన డా. జాష్టి రంగారావు మాట్లాడుతూ చేనేత పరిశ్రమ తీవ్ర సంక్షోభంలో ఉన్నాదని, చేనేత కార్మికులు ఈ సంక్షోభంను తట్టుకోవాలంటే చీరాల ప్రాంతానికి చేనేత పరిశ్రమకు ఒక ప్రత్యేకమైన బ్రాండ్ ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర చేనేత జన సమాఖ్య నాయకులు దేవన హేమ సుందరరావు, వావిలాల దాశరధి, మునగాల వెంకటేశ్వర్లు, లేళ్ళ భాస్కర్, గుత్తి సదాశివరావు, గుంటూరు మల్లికార్జునరావు మరియు ఓరుగంటి రెడ్డి జన సమాఖ్య ప్రతినిధులు, అసిస్ట్ సంస్థ, చీరాల, వేటపాలెం మండలాలలోని చేనేత కార్మికులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలు తెలుసుకున్న మహేంద్రనాథ్









**చీరాల, పెన్ పవర్, జనవరి 22**

చీరాల ఎమ్మెల్యే కొండయ్య కుమారుడు, నియోజకవర్గ టిడిపి అధికార ప్రతినిధి మహేంద్రనాథ్ బుధవారం అబ్దుల్ కలాం కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీవాసుల సాధక బాధకాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి రానున్న రోజుల్లో ఇల్లు కట్టించి ఇస్తానని ఆయన హామీ ఇచ్చారు. తన ఇంటి తలుపులు ఎప్పుడూ తెరిచి ఉంటాయని,ఏ సమస్య ఉన్న తన దృష్టికి నేరుగా తీసుకురావచ్చునని మహేంద్ర నాథ్ వారికి భరోసా ఇచ్చారు.

# విద్యకు ప్రభుత్వం ప్రాధాన్యత

**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జనవరి 22**

విద్యకు రాష్ట్ర ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి అన్నారు. ఒంగోలు నగరంలో 6 కోట్ల 15 లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న బాలికల నూతన వసతి గృహాలకు బుధవారం ఆయన శంఖుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన రావు, జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా, ఒంగోలు మేయర్ గంగాడ సుజాత పాల్గొన్నారు. ఈ సందర్భంగా పూజా కార్యక్రమాలు నిర్వహించి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ, ఒంగోలు నగరంలో 30 కోట్ల రూపాయల వ్యయంతో విద్యార్థుల కోసం వసతి గృహాలను నిర్మిస్తున్నామన్నారు. ఇందులో భాగంగా ప్రస్తుతం బాలికల వసతి గృహాన్ని 6 కోట్ల 15 లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్నామన్నారు. రాష్ట్రంలోని వసతి గృహాలకు 143 కోట్ల రూపాయల వ్యయంతో మరమ్మత్తులు చేస్తున్నామన్నారు. బాలురకు కూడా వసతి గృహం నిర్మిందానికి ప్రస్తుతం తూర్పుపాలెంలో ఉన్న స్థలాన్ని పాఠశాలకు దగ్గరకు ఎక్టెంట్ చేసేలా చర్యాలు తీసుకుంటామన్నారు. హాస్టల్ పిల్లల భద్రత, ప్రాంగణంలో పారిశుధ్యానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు. హాస్టల్ పిల్లలకు అవసరమైన దుప్పట్లు, పెండింగ్లో ఉన్న మెస్ బిల్లులు చెల్లించామన్నారు. ఎం.పి. మాట్లాడుతూ, ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలకు పెద్దపీట వేస్తోందన్నారు. జిల్లాలోనే కాకుండా రాష్ట్రంలో కూడా నూతన హాస్టల్స్ నిర్మాణం చేపడుతోందన్నారు. ఎమ్మెల్యే జనార్ధన్ మాట్లాడుతూ, ఈ వసతి గృహంలో 600 మంది విద్యార్థినులకు వసతి కల్పించడం జరుగుతుందన్నారు. ఒక సంవత్సరంలోగా నిర్మాణం పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. కలెక్టర్.. మేయర్ మాట్లాడుతూ బాలికల విద్యాభివృద్ధికి, సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తుందనిన అన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి లక్ష్మా నాయక్, ఎస్.సి. కార్పోరేషన్ ఈ.డి. అర్జున్ నాయక్, ఏ.పి.ఇ.డబ్ల్యు.ఐ.డి.సి, ఈ ఈ భాస్కర బాబు, స్థానిక ప్రజా ప్రతినిధులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఉచిత పశు ఆరోగ్య శిబిరాలు సద్వినియోగం చేసుకోండి

## మండల పశువైద్యాధికారి డాక్టర్ సుధాకర్



**కందుకూరు పెన్ పవర్, జనవరి 22**

జిల్లెలమూడి, శ్రీరంగరాజపురం గ్రామాలలో ఉచిత పశు ఆరోగ్య శిబిరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దూడలు, గేదలకు డివర్మింగ్ మందులు, గర్భకోస వ్యాధులు ఉన్న పశువులను, యదకురాని పశువులను పరీక్షించి వాటికి మందులు కృత్రిమ గర్భధారణ ఇంజెక్షన్స్, చూడి పరీక్షలు సాధారణ వ్యాధులకు మందులు, ఖనిజ లవణాల మిశ్రమమును పశు పోషకులకు ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పశు వైద్యులు డాక్టర్ యస్.సుధాకర్, పశు వైద్య సిబ్బంది వెంకటేశ్వర్లు, జి. విజయ్ సాగర్, పశు వైద్య సహాయకులు వేణు, షాజహాన్ గ్రామ నాయకులు బోయపాటి రమేష్, మస్తాన్ రావేళ్ల వెంకటేశ్వర్లు, బెజవాడ శ్రీను, శ్రీరంగరాజపురం సర్పంచ్ కొత్తా రాఘవరెడ్డి, ఎంపీటీసీ సుజాత, పూనూరు వీరారెడ్డి, పశు పోషకులు పాల్గొన్నారు.

# తిమ్మపాలెం, శివన్నపాలెం గ్రామాల్లో పర్యటించిన జనసేన పార్టీ నాయకులు

## సముద్రంలో ప్రమాదవశాత్తు చనిపోయిన వారి కుటుంబాలను పరామర్శించిన జనసేన నాయకులు

**పొన్నలూరు పెన్ పవర్ జనవరి 22**

మండలంలోని తిమ్మపాలెం శివన్నపాలెం గ్రామాల్లో బుధవారం నాడు జనసేన పార్టీ నాయకులు పర్యటించి ప్రజల యొక్క సమస్యలు తెలుసుకోవడం జరిగింది. ఇటీవల కాలంలో పాకల బీచ్ వద్ద సముద్రంలో ప్రమాదవశాత్తు చనిపోయిన నోసిన మాధవ, నోసిన జెస్సిక కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబాలకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుంది అని జనసేన పార్టీ కొండపి నియోజకవర్గం సమన్వయకర్త కనపర్తి మనోజ్ కుమార్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పొన్నలూరు మండలం జనసేన పార్టీ నాయకులు యలమందల మాల్యాద్రి, పత్తిపాటి మాధవరావు, గోగన చిన్నబాబు, నల్లపు బ్రహ్మయ్య, బిరుదుల దానయ్య, ఖాజావలి, తిరుమలరెడ్డి, చిన్న తదితరులు పాల్గొన్నారు.



# స్వామి వారి ఆభరణాలు పరిశీలన





**పెన్ పవర్ పామూరు జనవరి 22**

పట్టణంలోని దేవాదాయ ధర్మాదాయ శాఖ కార్య నిర్వహణ అధికారి గిరిరాజు నరసింహబాబు పర్యవేక్షణలో పామూరులో వేంచేసి ఉన్న శ్రీ మదన వేణుగోపాలస్వామి, శ్రీ భుజంగేశ్వర స్వామి దేవాలయంలో నందు బుధవారం స్వామి వార్లకు గతంలో శ్రీకాళహస్తి రాజు , ప్రస్తుతం భక్తులు ఇచ్చినటువంటి బంగారు, వెండి ఆభరణాలు బుధవారం శ్రీ వేణుగోపాస్వామి వారు, భుజంగేశ్వర స్వామి దేవాలయంలో బంగారం మరియు వెండి ఆభరణాలను తనిఖీ చేసిన దేవాదాయ ధర్మాదాయ శాఖ జువెలరీ విభాగ సహాయ కమిషనర్ శ్రీనివాసులు .తనిఖీ చేసి రికార్డును పరిశీలించారు వారి తోటి , రిటైర్డ్ జాయింట్ కమిషనర్ సుబ్బారావు,కనిగిరి నియోజకవర్గం బిజెపి కన్వీనర్ కొండశెట్టి వెంకట రమణయ్య,పసుపులేటి రఘు,గుర్రం వెంకటేశ్వర్లు, బండ్ల నారాయణ,సిద్ధవటం నరసింహ, గుత్తి వెంకటరాజా, ఉమ్మడిశెట్టి శ్రీను, జమ్మకాల నరేష్, బజరంగ్ దళ్, దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.

# అర్ధవీడు మండలంలో రెండు పురుగు మందుల షాపులపై 6ఎ కేసు నమోదు





**అర్ధవీడు, పెన్ పవర్, జనవరి 22**

అర్ధవీడు మండలంలోని యాచవరం, బొమ్మిలింగం గ్రామాల్లో ఎరువులు పురుగు మందుల షాపులపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించి యాచవరం వైష్ణవి ట్రేడర్స్, బొమ్మిలింగం భవ్య శ్రీ ట్రేడర్స్ పై 6 ఏ కేసులను నమోదు చేసినట్లు మార్కాపురం వ్యవసాయ సహాయ సంచాలకులు డి బాలాజీ నాయక్ , అర్ధవీడు వ్యవసాయాధి షేక్ మహమ్మద్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండు షాపులు సరియైన పత్రాలు జీరో ఫారంలు , ఇన్వాయిస్ లు చూపించినందు వలన 6 ఏ కేసు నమోదు చేసినట్లు తెలిపారు. యాచవరం వైష్ణవి ట్రేడర్స్ చెందిన రూ 88,857, లు , బొమ్మిలింగం భవ్య శ్రీ ట్రేడర్స్ చెందిన రూ.18,500లు మొత్తం రూ 1,07,357ల ఎరువులను సీజ్ చేసి , 6ఎ కేసు నమోదు చేసి సంబంధిత ఫైలు జిల్లా జాయింట్ కలెక్టర్ వారి కోర్టుకు పంపనున్నట్లు తెలియజేశారు. అలాగే పురుగు మందుల అమ్మకాలు రిజిష్టరలో సక్రమంగా నమోదు చేయక పోవుట, రైతు బిల్లులను ఇవ్వకపోవుట తదితర కారణాలతో రూ 1,42,680లు విలువగల పురుగుమందుల అమ్మకాలను నిలుపుదల చేస్తున్నట్లు వారు తెలిపారు. యాచవరం వైష్ణవి ట్రేడర్స్ కు చెందిన రూ. 46,480లు , బొమ్మిలింగం జోషిత ట్రేడర్స్ కు చెందిన రూ 96,200 లు . మొత్తం రూ 1,42,680లు పురుగు మందుల అమ్మకాలు నిలుపుతుల చేసినట్లు వారు పేర్కొన్నారు.

# పాపినేనిపల్లెలో ఘనంగా గెట్ టుగెదర్ ప్రోగ్రాం

## పాఠశాలకు 40 చైర్లు బహుకరణ -1994 - 95 బ్యాచ్ విద్యార్థులు









**అర్ధవీడు, పెన్‌పవర్ జనవరి 22**

మండలంలోని పాపినేనిపల్లె లో ఘనంగా గెట్ టుగెదర్ ప్రోగ్రాం నిర్వహించారు. 1994 -95 సంవత్సరానికి చెందిన 10వ తరగతి విద్యార్థులు మండలంలోని పాపినేనిపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మార్టిన్, ఉపాధ్యాయులు మాట్లాడుతూ పాఠశాలను మర్చిపోకుండా పాఠశాలలో ఇలాంటి కార్యక్రమాలు చేయడం చాలా సంతోషమన్నారు. గురువులను ఎప్పుడు మర్చిపోకూడదని ఉన్నత శిఖరాలను ప్రతి ఒక్కరు అధిరోహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల తో పాటు వారి పిల్లలు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సంధర్భంగా పాఠశాలకు పూర్వ విద్యార్థులు 40 చైర్లు బహుకరించారు. ఈ బ్యాచ్ లో అనేకమంది ఉపాధ్యాయులు, సైనికులు, రైతులు తదితరులు ఉన్నారు. విద్యాభ్యాసం నాటి గత స్మృతులను నెమరు వేసుకున్నారు. ఈ కార్యక్రమంలో గత ఉపాధ్యాయులు రాజు, శివ నారాయణ, వెంకటేశ్వర్లు, పిచ్చి రంగారెడ్డి ప్రస్తుతం పనిచేస్తున్న ఉపాధ్యాయులు పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రీ సర్వేపై అవగాహన కార్యక్రమం



**దొనకొండ జనవరి 22 పెన్ పవర్**

మండల కేంద్రంలో పంచాయతీ ఆఫీస్ నందు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రీ సర్వే కార్యక్రమాన్ని దొనకొండ మండల తాసిల్దార్ బి, రమాదేవి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో కనిగిరి రెవిన్యూ డివిజనల్ అధికారి జి కేశవ వర్ధన్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని రైతులతో మాట్లాడుతూ దొనకొండ మండలంలో భూముల రీ సర్వే లో భాగంగా మొదటగా పైలట్ ప్రాజెక్టు వీర వెంకటాపురాన్ని ఎన్నిక చేసి సర్వే చేయడం జరుగుతుందని, రీ సర్వే సిబ్బంది రెండు రోజులు ముందుగానే నోటీసులు ఇవ్వడం జరుగుతుందని ఎవరికైతే నోటీసులు అందుతాయో వారు రీ సర్వేకి సహకరించి వారి భూమిని రి సర్వే చేయించుకోవాలని, అదేవిధంగా గత ప్రభుత్వంలో లాగా రీ సర్వే హడావుడిగా చేయకుండా , ఈ ప్రభుత్వం నాలుగు నెలల సమయాన్నికేటాయించిందని ఈ సమయంలో పు రైతులు సద్వినియోగం చేసుకోవాలని, గ్రామాల్లో అందుబాటులో లేని రైతులకు వాట్సాప్ ద్వారా కూడా నోటీసులు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు, వీర వెంకటాపురం లో 314.74 ఎకరాల విస్తీర్ణంలో ఉన్నటువంటి భూమిని , ఎవరైతే భూమిలో సాగు చేస్తూ ఉంటున్నారో వారు రీ సర్వే సంబంధిత సిబ్బంది వచ్చినప్పుడు వారితో సహకరించి ఆ భూమికి సంబంధించిన తగు ఆధారాలతో రీసర్వే చేయించుకోవాలని, ఈ రీ సర్వే వల్ల రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అదేవిధంగా రీ సర్వేలో మొట్టమొదటగా గ్రామ కంఠాన్ని విభజించి, ప్రభుత్వ స్థలాలు, స్మశానవాటికలు, దేవాలయాల భూములు కూడా రి సర్వే చేయడం జరుగుతుందని, ఒకవేళ ఎవరైనా రైతులు వారి పొలం కి దగ్గర్లో ఉన్న ప్రభుత్వ భూమిని సాగు చేసుకుంటున్నా వారికి ఎంతైతే పాస్బుక్ లో ఆన్లైన్ ఉంటుందో అంత మాత్రమే వారికి సర్వే చేయించడం జరుగుతుంది అని, మిగతా భూమిని ప్రభుత్వ భూమిగా కేటాయించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కేశవర్ధన్ రెడ్డి , దొనకొండ తహసిల్దార్ బి రమాదేవి, డిప్యూటీ ఇన్స్పెక్టర్ రాజేంద్ర ప్రసాద్ , ఎం ఎస్ దర్బార్ మస్తాన్ వలి, వీఆర్వో డి మాచర్ల , వీఆర్వో శివ కోటేశ్వరరావు, గ్రామ సర్వేయర్ టి ధనలక్ష్మి, గ్రామ సర్వేయర్ ఎం శ్రీను. రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పొదిలిలో ఎన్ ఏ పి ట్యాంకును ప్రారంభించిన కందుల





**పొదిలి, పెన్ పవర్ జనవరి 22**

పొదిలిలో గ్రామీణ నీటి సరఫరా శాఖ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన రక్షిత మంచినీటి సరఫరా ట్యాంకును బుధవారం సాయంత్రం మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందుల మాట్లాడుతూ పొదిలి ప్రాంత ప్రజలకు సురక్షితమైన నీరు అందించాలనే ధ్యేయంతో నూతనంగా నీటి సరఫరా ట్యాంకును నిర్మించడం జరిగిందన్నారు ఇందువల్ల పట్టణ ప్రజలకు తాగునీటి విషయంలో ఇబ్బందులు లేకుండా పోతాయని ఆయన అభిప్రాయపడ్డారు పొదిలి ప్రాంత ప్రజలకు త్రాగునీటి విషయంలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఎమ్మెల్యే కందుల ఎన్ఏపి అధికారులను ఆదేశించారు ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, ఎన్ ఏ పి ఇంజనీర్లు, తదితరులు పాల్గొన్నారు

# రైతులకు సమగ్ర భూహక్కు కల్పించడమే రీసర్వే ఆశయం

## రైతుల సమస్యలను పరిష్కరించి వారికి సౌకర్యాలు కల్పించాలన్నదే లక్ష్యం.

## రైతులు పొలాల మీదకు వచ్చి వివరాలు అందజేసి సహకరించాలి

## రైతులకు వి సర్వేపై సమగ్ర అవగాహన కల్పించేందుకు గ్రామ సభ నిర్వహణ.






**కొమరోలు పెన్ పవర్ జనవరి 22**

రైతుల సమస్యలను పరిష్కరించి వారికి సమగ్ర భూహక్కు కల్పించడమే రీ సర్వే ఆశయమని కొమరోలు తాసిల్దార్ దేవరశెట్టి భాగ్యలక్ష్మి తెలిపారు. జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న రి సర్వేల్లో భాగంగా కొమరోలు మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామాన్ని మోడల్ రెవెన్యూ గ్రామంగా ఎంపిక చేశారు. ఆ సందర్భంగా బుధవారం నాగిరెడ్డిపల్లి గ్రామంలో రీ సర్వే పై రైతులకు అవగాహన కల్పించేందుకు గ్రామ సభ నిర్వహించారు. ఆ కార్యక్రమానికి తాసిల్దార్ భాగ్యలక్ష్మి అధ్యక్షత వహించారు. ఆ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతుల ఎదుర్కొంటున్న అన్ని రకాల భూ సమస్యలను పరిష్కరించి వారికి సమగ్రభుహక్కు కల్పించే ఆశయంతో ప్రభుత్వం ఈ సర్వేను అమలు చేస్తున్నదని అన్నారు. ప్రాథమికంగా ఆ గ్రామ పరిధిలో గల చెరువులు, వాగులు ,కుంటలు, రోడ్లు ,గ్రామ కంఠాల స్థలాలు తదితర అన్ని రకాల ప్రభుత్వ వనరులను సర్వే చేసి వాటికి నిర్దిష్ట సరిహద్దులు నిర్ణయిస్తామన్నారు. అనంతరం భూ సర్వే కార్యక్రమాన్ని నిర్వహించి రైతుల పొలాలను గుర్తించే కార్యక్రమం చేపడతామన్నారు. రైతులకు నోటీసులు జారీ చేసి వారిని పొలాలపై పిలిపించి వారి సమక్షంలోనే సరిహద్దులను నిర్ణయించి రైతులకు సమగ్ర భూ హక్కును కల్పిస్తామని ఆమె తెలిపారు. ఆ సందర్భంగా రైతులు తమ వద్ద గల పట్టాదారు పాస్ పుస్తకాలు పొలాలకు సంబంధించిన పత్రాల తో హాజరు కావాలని కోరారు. నాగిరెడ్డిపల్లి గ్రామాన్ని ఒక యూనిట్ గా తీసుకొని ఆ గ్రామంలో గల రైతులందరికీ కలిపి యాప్ ను రూపొందించి సదరు యాప్ లో రైతులందరూ ఉండే విధంగా ఏర్పాటు చేస్తామని, దీనితో ఆ గ్రామంలోని రైతులందరికీ సంబంధించిన భూ వివరాలు అందరికీ తెలిసేలా అందుబాటులో ఉంటాయన్నారు. సమగ్ర రీసర్వే నిర్వహించేందుకు అధికారులు సిబ్బందితో బృందాలను ఏర్పాటు చేశామన్నారు. వారిలో వీఆర్వోలు, విలేజ్ సర్వేయర్లు వారందరూ గ్రామంలోనే ఉంటూ రైతుల సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తారని ఆమె తెలిపారు. రైతులు కూడా తమ వంతుగా సహాయ సహకారాలు అందించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. అనంతరం రైతులతో గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఆ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బోనేని వెంకటేశ్వర్లు యాదవ్, మండల సర్వే పఠాన్ సిలార్ ఖాన్, గ్రామ సచివాలయాల సర్వేయర్లు, వీఆర్వోలు ,ఆ గ్రామ రైతులు పాల్గొన్నారు.

# చింతల మర్రిపాలెం పిలుస్తోంది పొలం





**పెద్ద దోర్నాల పెన్ పవర్ జనవరి 22**

మండలం లోని చింతల మరియు మర్రిపాలెం గ్రామాలలో వ్యవసాయ శాఖ వారు పొలం పిలుస్తోంది కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి డి. జవహర్ లాల్ నాయక్ మాట్లాడుతూ గ్రామం లో సాగు చేసిన మినుము, జొన్న, మిరప పంటలను సందర్శించడం జరిగింది.ప్రస్తుతం వ్యవసాయ శాఖ ద్వారా రైతులు ఫార్మర్ రిజిస్ట్రీ ద్వారా ప్రతి రైతు కు గుర్తింపు కార్డులు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు.అలాగే రబీ కాలంలో సాగు చేసిన పంటలకు ఈ పంట నమోదు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో పిఏఏ పరిపూర్ణ, విహెచ్ఎ నీలా నాయక్, ఏ పి సి ఎం ఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

